


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
సెప్టెంబరు 15, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## అంతిమ ఘడియల్లో కశ్మీర్ ఉగ్రవాదం




- వారసత్వ రాజకీయాలు సుందర కశ్మీర్‌ను దెబ్బతీశాయి
- ఈ ప్రాంతానికి రాష్ట్ర హెూదాను పునరుద్ధరిస్తాం
- మేమొచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపాం
- అభివృద్ధికి పాటుపడిన యువతకు నా సెల్యూట్
- కశ్మీర్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు

## అల్విదా కామ్రేడ్!



- ముగిసిన ఏచూరి అంతిమయాత్ర
- ఎయిమ్స్‌కు భౌతికకాయం అప్పగింత
- సోనియా, పవార్, అఖిలేశ్ నివాళులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14 : వామపక్ష యోధుడు, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అంతిమయాత్ర ముగిసింది. వామపక్షాల అగ్రనేతలు, నాయకులు, వేలాది కార్యకర్తలు అంతిమయాత్రలో పాల్గొని, అణగారినవర్గాల కోసం జీవితాంతం పోరాడిన ఎర్రసూరీడు ఏచూరికి చివరి వీడ్కోలు పలికారు. శనివారం మధ్యాహ్నం పార్టీ ప్రధాన కార్యాలయం ఏకే గోపాలన్ భవన్ నుంచి ఏచూరిరాజకీయ ప్రస్థానం ప్రారంభించిన 14-అశోకారోడ్(సీపీఎం మాజీ కేంద్రకార్యాలయం) వరకు జరిగిన

(మిగతా 2వ పేజీలో)

## లోక్‌సభలో విద్వేషం పంచే, పెంచేవాళ్లే ఎక్కువ



- పేదల గొంతుకను వినిపించేవాళ్లు తక్కువ
- రానున్న పదేళ్లు ప్రజల కోసమే పనిచేస్తాం..
- దేశాన్ని కాపాడేవారే ఎన్నికల్లో గెలవాలి
- కాంగ్రెసకు వ్యతిరేకంగా ఒవైసీ మాట్లాడితే శత్రువుగా చూడలేం:సీఎం
- 'ప్రాఫెట్ ఆఫ్ ది వరల్డ్' పుస్తకావిష్కరణ

హైదరాబాద్, సెప్టెంబరు 14 : లోక్‌సభలో ప్రజల గొంతుకను వినిపించేవాళ్లు తక్కువగా ఉన్నారని, విద్వేషం పెంచి, పంచేవాళ్లు ఎక్కువగా ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజల తరపున మాట్లాడేందుకు గతంలో జైపాల్‌రెడ్డి వంటి గొప్ప నేతలు ఉండేవారని.. ఇవాళ.. కార్పొరేట్, వ్యాపార దృక్పథం ఉన్నవారు రాజకీయాల్లోకొస్తున్నారన్నారని... అలాంటివారి వారుంటే వారి వ్యాపారం పెరుగుతుంది తప్ప.. పేద వర్గాల గొంతుకగా వాళ్లు పనిచేయలేరని' ఆక్షేపించారు. దేశాన్ని కాపాడేవారే ఎన్నికల్లో గెలవాలన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఇస్లామిక్ సైన్స్ పరిశోధన సంస్థకు చెందిన 'అల్ మహదుల్ ఆలీ అల్ ఇస్లామీ' ఆధ్వర్యంలో 'ప్రాఫెట్ ఫర్ ది వరల్డ్' పుస్తకావిష్కరణకు రేవంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పుస్కకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. లోక్‌సభలో ముస్లింలు, దళితులు, ఆదివాసీల గురించి అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతుంటే సంతోషంగా అనిపించేదని.. ఒక్కోసారి కాంగ్రెసకు వ్యతిరేకంగా మాట్లాడినా సంతోషం కలిగేదని, బాధ మాత్రం పడలేదని, తమకు వ్యతిరేకంగా చెబితే శత్రువులుగా చూడబోమన్నారు. రాష్ట్రం నుంచి లోక్‌సభకు 17 మంది ప్రాతినిధ్యం వహిస్తుండగా వారిలో పేదల గురించి మాట్లాడేవారిలో అసదుద్దీన్ ఒవైసీ కూడా ఒకరని.. ఆయన తమవెంట ఉన్నారా? లేదా? అనేది తాము చూసుకోబోం అని.. హైదరాబాద్‌లో ఉన్న 4 కోట్ల ప్రజల అభివృద్ధి కోసం కృషిచేస్తామన్నారు. అందుకు విరుద్ధంగా ఉంటే హైదరాబాద్ ప్రతిష్ఠ దెబ్బతింటుందన్నారు. మహమ్మద్ ప్రవక్త దారిలో నడిచి దేశాన్ని కాపాడుకోవాలని.. ఆ దారిలో నడిస్తే రానున్న కాలంలో మంచిరోజులొస్తాయన్నారు. మహమ్మద్ ప్రవక్త చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ శాంతి, సామరస్యంతో ముందుకు నడవాలన్నారు. హైదరాబాద్ నుంచే ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు ఉండటం సంతోషం కలిగించిందన్నారు. ఎన్నికల్లో గెలవడానికే విద్వేషాన్ని పెంచడంలో తప్పులేదని.. అయితే. గెలిచిన తర్వాత ప్రజల మధ్య చిచ్చు పెట్టి, అంతరాలు పెంచేవారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండేసి సార్లు చంద్రబాబును, వైఎసను.. తెలంగాణ ఏర్పడ్డాకా రెండుసార్లు కేసీఆర్‌ను గెలిపించారని... రానున్న పదేళ్లలో తాము కూడా పేదవర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తామని ప్రకటించారు. ఈసా-మూసీ నదులు దెబ్బతిని... మురుగు అంతా మూసీలో కలుస్తోందని... అందుకే మూసీ ప్రక్షాళన, పునరుజ్జీవన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంబడి నివాసం ఉంటున్న పేద ప్రజల లెక్కలు తీస్తున్నామని.. వీరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తామన్నారు. భగవద్గీత, బైబిల్, ఖురాన్ చెప్పేదొక్కటేనని.. అందరం కలిసికట్లుగా

(మిగతా 2వ పేజీలో)

## ఎమ్మెల్యేలు బజారునపడి తన్నుకోవడం బాధేసింది

- ఆ పార్టీ కుట్రలను ప్రజలు మరిచిపోలే: భట్టి
- అరికెపూడి గాంధీ ఏ పార్టీ ఎమ్మెల్యేనో.. ఇటీవల అసెంబ్లీలో సభాపతి చెప్పారు
- గతంలో నన్ను సీఎల్పీ నేతగా లేకుండా చేశారు
- పీఏసీ చైర్మన్ పదవి కూడా నాకు ఇవ్వలేదు
- ప్రజాస్వామ్యాన్ని భ్రష్టుపట్టించింది బీఆర్‌ఎస్సే: భట్టి






## చేతకాని సీఎం వల్లే దౌర్భాగ్యం

**గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే ఇంటిపై దాడులా?: కేటీఆర్**

**ఫిరాయింపులపై కోర్టు తీర్పు వచ్చిన రోజే అరికెపూడికి పీఏసీ పదవి ఎలా ఇచ్చారు?**

**అరికెపూడి ఏ పార్టీలో ఉన్నారో స్పష్టం చేయాలని డిమాండ్**

గచ్చిబౌలి (హైదరాబాద్): చేతకాని ముఖ్యమంత్రి ఉండటం వల్ల రాష్ట్రానికి దౌర్భాగ్యం దాపురించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు మండిపడ్డారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఒక ఎమ్మెల్యే ఇంటిపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యేపై సీఎం రేవంతే గూండాలను దాడికి పురిగొల్పారని ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మీడియాతో

(మిగతా 2వ పేజీలో)




## సాక్ష్యాధారాల ధ్వంసంపై ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ అరెస్టు

కోల్‌కతా మెడికో
హత్యాచారం కేసులో అదుపులోకి తీసుకున్న సీబీఐ

- విచారణను తప్పుదోవ పట్టించినందుకు కూడా అభియోగాలు నమోదు
- వీటితోపాటు ఎఫ్ఐఆర్ ఆలస్యంపైనా తలా ఠాణా ఎస్‌హెచ్‌వో అరెస్టు
- బెంగాల్ సీఎం మమతా బెనర్జీతో ముందుకుసాగని మెడికోల చర్చలు
- ప్రత్యక్ష ప్రసారానికి పట్టుబట్టిన వైద్యులు.. ఒప్పుకోని ముఖ్యమంత్రి

## జెత్వానీ ఫిర్యాదుతో విద్యాసాగర్‌పై కేసు

- ముంబై నటి కాదంబరి జెత్వానీ వ్యవహారంలో రెండో అడుగు పడింది.
- ఇప్పటికే ఇద్దరు పోలీసు అధికారులపై వేటు వేయగా.. జెత్వానీ ఫిర్యాదుతో విద్యాసాగర్‌పై కేసు
- జెత్వానీ ఫిర్యాదుతో విద్యాసాగర్‌పై కేసు ఏ1గా చేర్చిన
- ఇబ్రహీంపట్నం పోలీసులు వైసీపీ నేతపై
- 11 సెక్షన్లు నమోదు ఐపీఎసలు పీఎస్ఆర్, కాంతిరాణా,
- విశాల్‌గున్నీపైనా ముంబై నటి ఫిర్యాదు






## వైసీపీ ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డికి నోటీసులు

- టీడీపీ కార్యాలయంపై దాడి కేసు
- తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డికి మంగళగిరి పోలీసుల నోటీసులు
- ఈ మధ్యాహ్నం విచారణకు రావాలంటూ స్పష్టీకరణ

2లో

# లోక్‌సభలో విద్వేషం పంచే, పెంచేవాళ్లే ఎక్కువ

ఈ దేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే బాధ్యతగా ఉండాలన్నారు. ఈ దేశంలో కొందరు ద్వేషాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని మనమంతా గుర్తించి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ప్రభుత్వ సలహాదారు(మైనారిటీ వ్యవహారాలు) మహ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ మైనార్టీ విద్యాలయాల సంస్థ డైరెక్టర్ మహ్మద్ ఫహీముద్దీన్ ఖురేషీ పాల్గొన్నారు.

# అంతిమ ఘడియల్లో కశ్మీర్ ఉగ్రవాదం

కుటుంబ పార్టీలు, మరోవైపు కలలను నెరవేర్చుకునే ప్రయత్నంలో ఉన్న తన చెల్లెళ్లు, కుమార్తెలు ఉన్నారని ప్రధాని అన్నారు. ఉగ్రవాదం, వారసత్వ రాజకీయాలు సుందర కశ్మీర్‌ను దారుణంగా దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం దోడా జిల్లాలో మోదీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గత 42 ఏళ్లలో ఇక్కడ పర్యటించిన తొలి ప్రధానిగా ఆయన ప్రత్యేకంగా నిలిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో కశ్మీరీ భాషలో ప్రసంగాన్ని ప్రారంభించారు. రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలు భవిష్యత్‌ను నిర్దేశించేవని పేర్కొన్నారు. ఇకపై ఈ ప్రాంతంలో కర్ఫ్యూలు ఉండవన్నారు. స్వాతంత్ర్యం వస్తూనే కశ్మీర్‌పై విదేశీ శక్తులు కన్నేశాయని, తర్వాత కుటుంబ పార్టీలు ప్రజలను వంచించాయని విమర్శించారు. వెనుకబాటు పాపం ఆ మూడు పార్టీలదేనని, అవినీతి, భూకబ్జాలను ప్రోత్సహించి ప్రజల హక్కులను హరించాయని ధ్వజమెత్తారు. 2000 సంవత్సరం నుంచి నిలిచిపోయిన పంచాయతీ, బ్లాక్, జిల్లా డెవలప్‌మెంట్ కౌన్సిల్స్ ఎన్నికలు నిర్వహించి కొత్త తరాన్ని ప్రోత్సహించామని, తద్వారా 35 వేలమంది యువత పదవులు చేపట్టారని మోదీ చెప్పారు. కాంగ్రెస్ హయాంలో శ్రీనగర్ లాల్‌చౌక్ వద్దకు కేంద్ర హోంమంత్రి కూడా వెళ్లలేకపోయారన్నారు.

# అల్విదా కామ్రేడ్!

డి.రాజా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్‌కరాట్, మాణిక్ సర్కార్, పినరయి విజయన్, బృందాకరాట్, బీవీ రాఘవులు, సుభాషిణీ అలీ తదితరులు అంతిమయాత్రను ముందుండి నడిపించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆ పార్టీ నేతలు బి.మధు, తమ్మినేని వీరభద్రం, శ్రీనివాసరావు, జూలకంటి రంగారెడ్డి, చెరుపల్లి సీతారాములు, టి.సాగర్, డీజీ నర్సింహారావు అంతిమయాత్రలో పాల్గొన్నారు.



# సాక్ష్యాధారాల ధ్వంసంపై ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ అరెస్టు

కోల్‌కతా, సెప్టెంబరు 14: దేశాన్ని కుదిపేస్తున్న కోల్‌కతా ఆర్జీ కర్ వైద్య కళాశాల విద్యార్థిని హత్యాచార కేసులో ఆ ఆస్పత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) మరోసారి అరెస్టు చేసింది. సాక్ష్యాధారాల ధ్వంసంతో పాటు విచారణను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని అభియోగాలు మోపింది. వీటితో పాటు, ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యం చేసినందుకు కేసును తొలుత విచారించిన తలా స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో) అభిజిత్ మండల్‌ను కూడా అరెస్టు చేసింది. మండల్‌ను కొన్ని గంటల పాటు విచారించిన సీబీఐ.. ఆయన నుంచి సరైన జవాబులు రాకపోవడంతో అదుపులోకి తీసుకుంది. 8 సార్లు ప్రశ్నించినా.. ప్రతిసారీ వేర్వేరు సమాధానాలు ఇచ్చారని పేర్కొంది. ఈ కేసులో 17వ తేదీ నాటికి కోల్‌కతా హైకోర్టుకు నివేదిక ఇవ్వాల్సి ఉంది. మరో ఇద్దరు కోల్‌కతా పోలీసులపైనా సీబీఐ నజర్ పెట్టినట్లు సమాచారం. కాగా, అంతకుముందు సీబీఐ.. సందీప్ ఘోష్‌పై హత్యాచారం అభియోగాలను నమోదు చేసినట్లు పీటీఐ పేర్కొంది. మరోవైపు మెడికోపై హత్యాచారం కేసులో సందీప్ ఇప్పటికే సీబీఐ విచారణను ఎదుర్కొంటున్నారు. ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆరోపణలపై ఆయనను దర్యాప్తు సంస్థ ఈ నెల 2న అరెస్టు కూడా చేసింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఆగస్టు 9న యువ వైద్యురాలు.. ఆర్జీ కర్ సెమినార్ హాల్‌లో హత్యాచారానికి గురయ్యారు. హాల్‌లోకి వెళ్లి బయటకు వస్తున్నట్లుగా ఉన్న సీసీ టీవీ దృశ్యాల మేరకు వాలంటీర్ సంజయ్ రాయ్‌ను సీబీఐ అరెస్టు చేసింది. పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించింది. నార్కో టెస్టు చేయాలనుకున్నా.. అతడు ఒప్పుకోకపోవడంతో సాధ్యం కాలేదు.



# ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా తిరస్కరించాను

నాగ్‌పూర్, సెప్టెంబరు 14: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా.. తాను ఆ ప్రతిపాదనను తిరస్కరించానని చెప్పారు. శనివారం నాగ్‌పూర్‌లో జర్నలిజం అవార్డుల వేడుకలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, "ఒకసారి ఓ నేత నా వద్దకు వచ్చారు. మీరు ప్రధాని రేసులో నిలబడితే మేమంతా మీకు మద్దతు పలుకుతామని ఆయన నాతో చెప్పారు. అయితే, ప్రధాని కావడం నా లక్ష్యం కాదు. నేను అనుకున్న దానికి నేను ఎప్పుడూ కట్టుబడి ఉంటాను." అని కరాఖండీగా ఆయనతో చెప్పానని తెలిపారు. ఏ నేతతో ఎప్పుడు ఈ వ్యాఖ్యలు చేసింది ఆయన చెప్పలేదు.

# ఘనంగా నిర్వహించిన గణేష్ నిమజ్జనయాత్ర







హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్ లోని వనస్థలిపురంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు లక్ష్మీ గణపతి హోమము నిర్వహించి తరువాత అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వినాయకుని నిమజ్జన శోభాయాత్రను ఆటపాటలతో అంగరంగ వైభవంగా చిన్నారులు నాట్యం చేస్తూ గణనాథుని సాగనంపారు. పర్యావరణాన్ని కాపాడడానికి మట్టితో తయారుచేసిన వినాయకుడిని ప్రతిష్టాపించి ఘనంగా పూజలు నిర్వహించారు. శుక్రవారం రోజు సాయంత్రం వినాయకునికి పూజా కార్యక్రమం చేసిన తర్వాత అపార్ట్మెంట్లోని మహిళలు కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విగ్రహ దాతగా ఉదయ్ నిలిచారు, అన్నప్రసాద శ్రీమతి విజయలక్ష్మి నిలిచారు ఈ కార్యక్రమంలో ఆనంద్ రావు, మహేష్, కేతన్, అన్వేష్, రవిచంద్ర మోహన్, మధుకర్ రావు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో ఎయిర్‌పోర్టులు ఉన్నా గన్నవరం ఎయిర్పోర్ట్‌పైనే దృష్టి



తెలిపారు. అమరావతి ఉన్న ఏరియాలో ఎయిర్‌పోర్టు అభివృద్ధి ఉండాలన్నారు. ఇది అంతం కాదు ఆరంభం మాత్రమే అనిస్పష్టం చేశారు. వచ్చే నెల నుంచి కొత్త సర్వీసులు ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. విజయవాడ నుంచి ఇంటర్నేషనల్ కనెక్షన్ పెంచడానికి ఆలోచిస్తున్నామన్నారు. కూటమీ ప్రభుత్వ ఏర్పడిన తర్వాత లక్ష ప్యాసింజర్లు పెంచడం జరిగిందన్నారు. దేశంలో ఉన్న అందరూ ఆంధ్ర వైపు చూసే విధంగా ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఎయిర్ పోర్ట్‌ను కేంద్రంగా వాడుకునే విధంగా ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. 157 ఎయిర్‌పోర్టులు కట్టిన ఘనత నరేంద్ర మోడీ దే అని కొనియాడారు. నరేంద్ర మోడీ స్ఫూర్తితో ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. భారతదేశంలో ఉన్న యువతరంపై మోడీ చాలా నమ్మకం పెట్టుకున్నారన్నారు. అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని మోడీ పిలుపునిచ్చారన్నారు. కొత్త టెర్మినార్ భవనం గత ప్రభుత్వంలో ఆలస్యంగా నడిచిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త టెర్మినల్ భవనం పనులు వేగంగా జరగాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ సర్వీసులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరుతున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. విజయవాడ ఎయిర్పోర్ట్ నుంచి పలు ప్రదేశాలకు నాలుగు విమానాలు ప్రారంభించామని ఎంపీ బాలశౌరి తెలిపారు. ఎర్రంనాయుడు గురించి తెలియని వ్యక్తులు లేరన్నారు. 30 సంవత్సరాల వయసులోనే క్యాబినెట్ మినిస్టర్ అయిన వ్యక్తి రామ్మోహన్ నాయుడన్నారు. ఎయిర్‌పోర్టు టెర్మినల్ త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరుతున్నానన్నారు. ఒకప్పుడు రేకుల షెడ్‌లో మాట్లాడుకునే వాళ్ళని.... చంద్రబాబు నాయుడు, అశోక్ గజపతి రాజు వచ్చిన తర్వాత ఎయిర్‌పోర్టు అభివృద్ధి జరిగిందన్నారు. ఎయిర్ పోర్ట్ రన్వే పెంచడానికి రైతులను ఒప్పించిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వంలో సర్వీసులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పుడు 150 సర్వీస్‌లు నడుస్తున్నాయి అంటే అది చంద్రబాబు ఘనత అని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో రోడ్డు వెంట ఉన్న మొక్కలు వాడిపోయిన పరిస్థితి అని... ఇప్పుడు మొక్కలకు పూర్వ వైభోగం వచ్చిందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధేసింది

**ఆ పార్టీ కుట్రలను ప్రజలు మరిచిపోలే: భట్టి**

**అరికెపూడి గాంధీ ఏ పార్టీ ఎమ్మెల్యేనో..ఇటీవల అసెంబ్లీలో సభాపతి చెప్పారు**

**గతంలో నన్ను సీఎల్పీ నేతగా లేకుండా చేశారు**

**పీఏసీ చైర్మన్ పదవి కూడా నాకు ఇవ్వలేదు**

**ప్రజాస్వామ్యాన్ని భ్రష్టుపట్టించింది బీఆర్ఎస్సే: భట్టి**



పెద్దపల్లి, సెప్టెంబరు 14 : ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ అనిపిస్తోందని, అతిగా ముందుకు పోతే ఎలా నియంత్రించాలో ప్రభుత్వానికి తెలుసని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఆయన పర్యటించారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి మధ్య జరుగుతున్న వివాదంపై నందిమేడారంలో మీడియా అడిగిన ప్రశ్నలకు భట్టి స్పందించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలి కాబట్టి, వాళ్లు బజారున తన్నుకుంటూ ఉంటా ఉంటే కొంత ఉపేక్షించామన్నారు. గాంధీ ఏ పార్టీకి చెందిన వారు అనే విషయమై ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశంలో పార్టీల వారీగా సభాపతి చెప్పారని, ఆయన తమ పార్టీ నేత కాదంటే ఎలా అని ఆయన బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. ఎందుకు ఈ గందరగోళమని అన్నారు. గతంలో తనను సీఎల్పీ నేతగా లేకుండా చేశారని, పీఏసీ చైర్మన్ పదవి తనకు ఇవ్వకుండా వేరే వాళ్లకు ఇచ్చారని, ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువల గురించి బీఆర్ఎస్ ఇప్పుడు మాట్లాడవద్దని సూచించారు. సీఎల్పీ లేకుండా ఆనాడు బీఆర్ఎస్ చేసిన కుట్రలను ప్రజలు మరిచిపోలేదన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టిపోవడానికి కారణం బీఆర్ఎస్ పార్టీ అని మండిపడ్డారు. ఎమ్మెల్యేల వివాదం వెనుక ఒక పెద్ద తల ఉందంటున్న బీజేపీ నాయకులు రాజకీయ ఉనికి కోసం తహతహలాడుతున్నారని, వారిని ప్రజలు పట్టించుకోరని భట్టి అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదు, మోటార్లు నడువవని అన్న బీఆర్ఎస్ నాయకులకు చెంప దెబ్బ కొట్టేలా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని భట్టి విక్రమార్క అన్నారు. భవిష్యత్తులో తెలంగాణను పవర్ మోడల్ రాష్ట్రంగా చూడబోతున్నామని, 2029-30 నాటికి రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేస్తామని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం, జూలపల్లి, పెద్దపల్లి మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు ధర్మారం, పెద్దపల్లిలో జరిగిన బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు. వ్యవసాయ రంగానికి భవిష్యత్తులో సౌర విద్యుత్ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీ?ధర్ బాబు మాట్లాడుతూ.. హైదారాబాద్‌లో ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటుంటే ఆ నెపాన్ని కాంగ్రెస్‌పై రుద్దడం సరైంది కాదన్నారు. అభివృద్ధి, సంక్షేమం తమకు రెండు కళ్ల లాంటివన్నారు. హైదరాబాద్‌లో శాంతి భద్రతలకు విఘాతం సృష్టిస్తుంది బీఆర్ఎస్ పార్టీయేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం ధర్నాలు చేసుకునేందుకు ప్రతిపక్షాలకు స్వేచ్ఛనిచ్చినా.. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తోన్న బీఆర్ఎస్ నేతలు భౌతిక దాడులను ప్రోత్సహిస్తున్నారని హైదరాబాద్‌లో మండిపడ్డారు. ఇక, సీఎం రేవంత్ రెడ్డి పాలనపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు బదులిస్తూ.. పదేళ్లు పాలించినోళ్లు పది నెలలు కూడా ఓపికగా ఉండలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.

# హిందీ, స్థానిక భాషల మధ్య పోటీ లేదు: అమిత్‌షా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: హిందీ, ఇతర భారతీయ భాషల మధ్య ఎప్పుడూ పోటీ ఉండదని, అవి మిత్ర భాషలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. అన్ని ఇతర భారతీయ భాషలను బలోపేతం చేసేదాకా హిందీని ప్రోత్సహించడం సాధ్యంకాదన్నారు. హిందీ అన్ని స్థానిక భాషలకు మిత్రుడి వంటిదన్నారు. శనివారం హిందీ దివస్ సందర్భంగా నాలుగో అఖిల భారతీయ రాజ్‌భాషా సమ్మేళన్‌ను ఉద్దేశించి అమిత్ షా మాట్లాడుతూ.. హిందీని ఒక కమ్యూనికేషన్ భాషగా, ఒక ఉమ్మడి భాషగా, ఒక సాంకేతిక భాషగా, ఇప్పుడు అంతర్జాతీయ భాషగా మార్చేందుకు ప్రతిజ్ఞ చేసేందుకు హిందీ దివస్ ఒక సందర్భమన్నారు. హిందీని అధికారిక భాషగా స్వీకరించి 75ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు.

# కోల్‌కతాలో పేలుడు కలకలం.. ఎన్ఐఏ దర్యాప్తునకు బీజేపీ డిమాండ్

కోల్‌కతా: సెంట్రల్ కోల్‌కతాలోని శనివారంనాడు జరిగిన పేలుడు ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. ఈ పేలుడుతో ఫుట్‌పాత్‌పై జీవనం సాగించే 58 ఏళ్ల బపిదాస్ అనే రాగ్‌పికర్ గాయపడ్డాడు. మధ్యాహ్నం 1.45 నిమిషాలకు ఈ పేలుడు జరగడంతో తల్టాల పోలీస్ స్టేషన్ అధికారులు అప్రమత్తమయ్యారు. గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం ఎన్ఆర్ఎస్ ఆసుపత్రికి తరలించినట్టు స్టేషన్ ఆఫీస్ ఇన్‌చార్జి తెలిపారు. బ్లాచ్మాన్ వీధి ప్రవేశమార్గం వద్ద ఒక ప్లాస్టిక్ గోనెసంచీని కనుగొన్నట్టు చెప్పారు. నిరసనలతో అట్టుడికిన ఆర్జే కర్ మెడికల్ ఆసుపత్రి వద్ద ఎవరికీ చెందని బ్యాగు ఒకటి కలకలం సృష్టించిన మరుసటి రోజే సెంట్రల్ కోల్‌కతాలో ఈ పేలుడు ఘటన చోటుచేసుకోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న చాట్ల సుజాత

**- తాటికోల్ లో శ్రీ చైతన్య విద్యాలయం లో ఉపాధ్యాయురాలు కు గుర్తింపు**

దేవరకొండ సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ :

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యజమానుల సంఘం (ట్రస్మా) ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయ రంగాల్లో విలువైన సేవలు అందించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు జిల్లా కేంద్రంలో సత్కారాలు అందుకున్నారు. దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలోని శ్రీ చైతన్య విద్యాలయంలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న తెలుగు పల్లి గ్రామానికి చెందిన చాట్ల సుజాత కు జిల్లా కేంద్రంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు ను జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. అనంతరం వారిది శాలువాతో సత్కరించి మెమొంటాను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్మ యజమాన సంఘం నాయకులు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనది. నేటి బాలలే రేపటి పౌరులు.. మరి ఆ పౌరులని సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత టీచర్లపై ఎంతగానో ఉంది. ఈ నేపథ్యంలోనే ఉపాధ్యాయులే మార్గదర్శకులుగా మారి విద్యార్థుల ఎదుగుదలకి ఎంతగానో కృషి చేస్తారు. నిజానికీ టీచర్ల గొప్పతనం ఏంటంటే వారు ఎంత కష్టపడి ఎంత జీతం తీసుకున్నా కలగని ఆనందం.. వారి దగ్గర చదువుకున్నవారు వారికంటే ఎక్కువ జీతం తీసుకున్నప్పుడు కలుగుతుంది. చిన్నప్పుడు వారి చెప్పిన విద్యాబుద్ధులే ప్రతి ఒక్కరి జీవితాన్ని సక్రమంగా తీర్చిదిద్దేవి అని వారు తెలిపారు.సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే ఉపాధ్యాయుడి పేరుతో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం మన సంస్కృతిలో అంతర్భాగమైందన్నారు.



## చౌరస్తా యువజన సమాఖ్యా ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం

## అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై జగన్..

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 14:( వార్త మిర్రర్)

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్థానిక చౌరస్తాలో చౌరస్తా యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై జగన్ విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కమిటీ సభ్యులు తెలిపారు,ఈ కార్యక్రమంలో చౌరస్తా యువజన సమాఖ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించిన జిల్లా ఆర్యవైశ్య ప్రతినిధులు

కాప్రా,వార్త మిర్రర్,సెప్టెంబర్ 15:కాప్రా మండలంలోని వాసవి శివ నగర్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు శనివారం సందర్శించారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలకు చెట్టు విరిగి ఆలయంలోని రేకుల షెడ్డు కూలిపోయింది.సోషల్ మీడియా ద్వారా సమాచారం తెలుసుకొని ఆర్యవైశ్య మహాసభ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బెల్దే రమేష్ గుప్తా,బచ్చు నాగేష్ గుప్తాలు దేవాలయాన్ని సందర్శించారు.ఆలయ కమిటీ చైర్మన్ దాచా అశోక్ గుప్తా కోరిక మేరకు షెడ్డు కు అవసరమైన రేకులను దేవాలయానికి అందజేస్తానని బచ్చు నగేష్ గుప్తా ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బెల్లి రమేష్ గుప్తా,బచ్చు నాగేష్ కుమార్ గుప్తా,బల్లి శ్రీనివాస్ గుప్తా,చక్రపాణి గుప్తా,పెద్ది మురళి గుప్తా,దాచా అశోక్ గుప్తా,కాప్రా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేణిగుంట బాల మహేష్ గుప్తా పాల్గొన్నారు.



## శ్రీనివాసపురం కాలనీలో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ ఈటల రాజేందర్

ఎల్బీనగర్ 14 సెప్టెంబర్ గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాసపురం కాలనీలో శ్రీ ఛత్రపతి శివాజి క్రాంతిసంఘ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కొత్త రవీందర్ గౌడ్, కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి,శ్రీ ఛత్రపతి శివాజి క్రాంతిసంఘ్ అసోసియేషన్ సభ్యులు చంద్ర యాదవ్, భార్గవ్, వినీల్, కౌశిక్ లు ఎంపీ ఈటల రాజేందర్ కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

# సిపిఐ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

**సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ**

**సెప్టెంబర్ 17 ప్రజా పాలనా దినోత్సవం అర్థరహితం**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి**

దేవరకొండ సెప్టెంబరు 14 వార్త మిర్రర్ :నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తున్నదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఆరోపించారు.ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఐ దేవరకొండ మండల సమితి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాట యోధుల విగ్రహాలకు, ప్రజా పోరాటంలో భాగస్వాములైన అమరుల స్మారక స్తూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సాయుధ పోరాట వారోత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నాటి నైజాం వ్యతిరేక పోరాటంలో బిజెపి పాత్రే లేదని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రం, ప్రభుత్వం కపట నాటకము ఆడుతున్నదని విమర్శించారు. ఈ నెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్యపెట్టేందుకేనని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, ట్యాంక్ బండ్ పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలు పెడతామని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను చేర్చుతామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు ఆ హామీలను నెరవేర్చలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న అన్ని జిల్లా కేంద్రాలలో జాతీయ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, కాని ఆ రోజు ప్రజా పాలన దినోత్సవంగా జరుపుతామనడం అర్థ రహితమన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని కోరారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ నైజాం పై పోరాటాన్ని హిందూ, ముస్లింల గొడవగా చిత్రీకరిస్తున్నదని అన్నారు. నాటి పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర ఏ మాత్రం లేదని, సాయుధ పోరాటానికి వారసులు ఒక్క కమ్యూనిస్టులేనని అన్నారు. భూస్వాములకు,




దోపిడీ దారులకు నైజాం సర్కారు అండగా ఉండడం వల్లనే నైజాం సర్కారు పై సాయుధ పోరాటానికి సిపిఐ పిలుపునిచ్చిందన్నారు. ఆ పోరాటంలో తెలంగాణలో పది లక్షల ఎకరాల భూమి పంచబడిందని, వేల గ్రామాలను విముక్తి చేయడం జరిగిందని చెప్పారు. నాటి పోరాటంలో దొడ్డి కొమరయ్య మొదలుకొని నాలుగున్నర వేల మంది వీరులు అమరులయ్యారని, నేడు తెలంగాణలో గ్రామ గ్రామాన నాటి నెత్తుటి ఆనవాళ్ళు ఉన్నాయని అన్నారు. బీజేపీ కు తెలంగాణ విలీన దినోత్సవంపై మాట్లాడే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా , గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,మండల కార్యదర్శి దేపా సుదర్శన్ రెడ్డి,సహాయ కార్యదర్శి నూనె రామస్వామి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనుద్దీన్,సిపిఐ కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, శ్రీరామదాసు కనకాచారి,బోల్లె శైలేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి,జూలూరి వెంకట్రాములు,కిన్నెర యాదయ్య, నీలా వెంకటయ్య,నాగవరం వెంకటేశ్వర్ రావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు కన్నం లక్ష్మీనారాయణ, ఉప్పలయ్య, రవి,బృందం,ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సూరిగి వినయ్, సిపిఐ మండల కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు,శాఖా కార్యదర్శులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ జడ్పీ ఛైర్పర్సన్ బడే నాగజ్యోతి

ములుగు, సెప్టెంబర్ 14, వార్త మిర్రర్,

లక్ష్మిపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాంధర్ల రమేష్ గారి నానమ్మ సమ్మక్క గత కొన్ని రోజు ల క్రితం అనారోగ్యం తో మరణించగ స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ %డ% మాజీ జడ్పీ ఛైర్పర్సన్ బడే నాగజ్యోతి ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు తదుపరి హన్మకొండ లోని కాశిబుగ్గలో నివాసం ఉంటున్న బిఆర్ఎస్ కార్యకర్త అయినా మొహమ్మద్ ఆంజాత్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. వీరి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మృతదేహానికి పూల పూలమాలవేసి నివాళు లర్పించారుఈకార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు జల్లెల కొమురయ్య,మాజీ ఉప సర్పంచ్ గంధార్ల వెంకన్న, లకావత్ చందూలాల్, బోదె పోయిన ముత్తయ్య,గ్రామ పెద్ద మనిషి ,చేరుకుల అపర్ణ, కవిత, యాకన్న, రమేష్, సాంబయ్య, రామ కృష్ణ, ఉపధ్యక్షులు టిఆర్ఎస్ నాయ కులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మత సామరస్యానికి ప్రతీక. ఎస్సై తాజుద్దీన్.

ఏటూరు నాగారం, సెప్టెంబర్ 14 వార్త మిర్రర్,

మత సామరస్యానికి ప్రతీక. గా హిందూ. ముస్లిం భాయ్ భాయ్ అంటూ గణేష్ మండపాల వద్ద ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ . రామాలయం. దేవాలయంలో. బొడ్రాయి వద్ద ఏర్పాటుచేసిన వినాయకుడి మండపాల వద్ద శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.హిందూ. ముస్లిం అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐక్యంగా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని.మత కల్లోలాలు అల్లర్లు సృష్టిస్తే చూస్తూ ఊరుకునేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రతి ఒక్కరు శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకొని వినాయకుడి నిమజ్జనం చేయాలన్నారు. నిమజ్జనం రోజు మద్యం సేవించి. అల్లర్లకు పాల్పడిన. ప్రజలకు ఇబ్బంది కలేగే విధంగా డిజె సౌండ్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## గణనాధునికి 21 రకాల నైవేద్యాలు సమర్పించిన మహిళలు.

వార్త మిర్రర్ కోరుట్ల ప్రతినిధి సెప్టెంబర్14: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని సాయిబాబా దేవాలయం ఎదుట ఉన్న కాలనీవాసులు వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మహిళ భక్తులు 21 రకాల నైవేద్యాలు తెచ్చి గణనాథానికి సమర్పించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు హిందూ ధర్మ ప్రకారం గణనాథునికి మొదటగా పూజలు నిర్వహించుకోవడం మన ఆనవాయితీ అని తెలుపుతూ ప్రతి శుభకార్యంలో ముందుగా గణనాథకి పూజలు నిర్వహిస్తాము. వినాయకుడి ఆశీర్వాదము ప్రజలందరిపైఉండాలని, అందరూ కూడా ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలని ఈ సందర్భంగా కాలనీవాసులు వినాయకుని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## వివిధ ప్రాంతాలలో కొలువు దీరిన వినాయకుల మండపాల వద్ద ప్రత్యేక పూజలలో పాల్గొన్న

**తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్**

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 14

నాగోల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో యువజన సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుల మండపాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, నాగోల్ పరిధిలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్దకు ముఖ్యఅతిథిగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి మండపం వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను యువత భక్తిశ్రద్ధలతో ,సాంప్రదాయంతో పూజలు నిర్వహించేందుకు వారు చేసిన పూజ ఏర్పాట్లను అభినందిస్తున్నాను అన్నారు, నేటి యువత మహనీయుల పేర్లతో యువజన సంఘాలను ఏర్పాటు చేసుకొని గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ ఈ కార్యక్రమంలో వివిధ యువజన సంఘాల గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు, భక్తులు నాగోల్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీఎస్ఐఐసీలు కాలనీలో అన్నదానం



కాప్రా,వార్త మిర్రర్,సెప్టెంబర్15:ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం టీఎస్ఐఐసీ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.గత 32 సంవత్సరాలుగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సంవత్సరం టి ఎస్ ఐ ఐ సి కాలనీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ (ఎఫ్ వై ఏ) ఆధ్వర్యంలో అయోధ్య బాల రామ గణనాథుడు కొలువైనాడు.



## కల్వకుర్తి లో కలవర పెడుతున్న కల్తీ కల్లు

**- కల్తీ కల్లుకు బానిసల అవుతున్న సామాన్యులు.**

**- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు.**

కల్వకుర్తి సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:- పొద్దంతా కష్టం చేసిన పల్లె జనం పొద్దుగూకిన వేళ ఇంత కల్లు తాగి కంటి నిండా నిద్రిస్తారు. వెనుకటికి తల్లి లేని బిడ్డలకి కల్లే తల్లే సాకింది.అంటే కల్లు అంతా స్వచ్ఛంగా ఉండేది. ఇప్పుడు కల్లు సీసాల్లోకి కల్తీదారులు చొరబడ్డారు.కల్లు ను కల్తీ చేశారు.కల్వకుర్తి మండలం లో ఓ మహిళ కల్తీ కల్లు తాగి నాగర్ కర్నూల్ చౌరస్తా వద్ద వీరంగం సృష్టించింది.మద్యం మత్తులో ఏం చేస్తున్నారో వారికి తెలియకుండా పోతుంది.తమ బిడ్డని కూడా పట్టించుకోకుండా మత్తులో తూగుతున్నారు.ఈ కల్తీ కల్లు లో ఆల్ప్రోజోలం,డైజోపాం, క్లోరో హైడ్రెట్ ,తదితర నిషేధిత మత్తు రసాయనాలు కలిపి కృత్రిమ కల్లు తయారు చేస్తారు.ఇది తాగిన సామాన్య ప్రజలు మత్తులో ఏం చేస్తారో వారికే తెలియకుండా పోతుంది. మత్తులో దొంగతనాలకు దోపిడీలకు పాల్పడే అవకాశం ఉంటుంది. తక్షణమే ఎక్సైజ్ శాఖ అధికారులు తగిన చర్యలు కల్లు దుకాణదారుల పై తీసుకోవాలని స్థానికులు ప్రజలు వాపోతున్నారు.



## వివిధ ప్రాంతాలలో కొలువుదీరిన వినాయకుల మండపాల వద్ద ప్రత్యేక పూజలలో పాల్గొన్న

### తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 14 గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో కొలువుదీరిన వినాయకుల మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలలో తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పాల్గొన్నారు. ఫిలింనగర్ సగర సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన భారీ విగ్నేశ్వరుని వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో శేఖర్ సగర హాజరై పూజలు నిర్వహించారు. గచ్చిబౌలి అంజయ్య నగర్ సగర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లింగంపల్లి నేతాజీ నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు చేసి మనీష్ సాగర్, హరీష్ సాగర్ లు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర అధ్యక్షులతోపాటు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు సగర, రామచంద్రయ్య సగర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణు సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు సీతారాం సగర, ఆయా ప్రాంతీయ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కోశాధికారులు మహిళా సంఘం యువజన సంఘం తో పాటు సగర బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు

### - చల్లాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాలే వెంకటరెడ్డి

ఎల్బీనగర్ 14 సెప్టెంబర్ తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చల్లా నరసింహారెడ్డి జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాలే వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చల్లా నరసింహారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి కేకును కట్ చేయించి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మన్సురాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుద్దా సత్యనారాయణ, ఇరిగే రమేష్, మహమ్మద్ జానీ, యువజన కాంగ్రెస్ నాయకులు రమేష్ తదితరులు దితరులు పాల్గొన్నారు.



## సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

### సిపిఎం నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్

కొండ మల్లేపల్లి సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ :

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం భారత ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ భారత ప్రజానీకానికి శ్రామిక వర్గానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు ఆయన ఆశయ సాధన కొరకు కార్యకర్తలు అందరూ అలుపెరగని పోరాటాలు ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం చింతపల్లి మండల కమిటీ సభ్యులు పోలే యాదయ్య కొండమల్లేపల్లి పాత బజారు శాఖ కార్యదర్శి ఎం శ్రీనివాసు ఆర్ సత్యనారాయణ ప్రజా సంఘాల నాయకులు అందుగుల్ల కేశవులు ఆర కంటి ఆంజనేయులు వెంకటయ్య ఏర్పుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబర్13:

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కాచారం గ్రామానికి చెందిన కొప్పెర రాంరెడ్డి, ఓడ్డవేణి రాజం గార్లు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన మేడిపల్లి,భీమారం మండలాల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి గార్లు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.వారి వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు దేశిటీ గంగాధర్, బర్ల గంగాధర్, పానుగంటి రాజేష్, మాజీ సర్పంచ్ చిట్యాల సురేష్, మడుగుల వినోద్,తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 14:

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల అధ్యక్షుడు ముంజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేములవాడ అసెంబ్లీ ఇంచార్జ్ డా.చెన్నమనేని వికాస్ రావు, మేడిపల్లి మండల సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సురభి నవీన్ కుమార్ హాజరయ్యారు. సభ్యత్వ నమోదు కొరకై పలు సూచనలు సలహాలు ఇస్తూ, పార్టీ గతంలో చేసిన మంచి పనులను సాధించిన విజయాలను కార్యకర్తలకు తెలియజేశారు. ప్రపంచంలోనే అన్ని రాజకీయ పార్టీల కన్నా అత్యధిక కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీగా ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని అలాగే ఇప్పుడు జరగబోయే సభ్యత్వ నమోదు సంఖ్య గతానికి మించి మరింత మెరుగ్గా ఉండాలని ప్రపంచంలో మరొక్కసారి అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించేలా కార్యకర్తలు కృషి చేయాలని బూత్ అధ్యక్షులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి, జిల్లా కార్యదర్శి మకిలి ఇజ్రాయిల్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నాడి జలపతి రెడ్డి,తాజా మాజీ సర్పంచ్లు తౌటి తిరుపతిరెడ్డి, చిట్యాల సురేష్, విలయతాబాద్ రమేష్, కొండాపూర్ గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ మేకల రాజకుమార్,కాచారం మాజీ సర్పంచ్ కొప్పెర లింగారెడ్డి, భారతీయ జనతా



పార్టీ సీనియర్ నాయకులు ఎస్ఎన్ రెడ్డి,యువమోర్చా మండల అధ్యక్షుడు గోసికి మధుసూదన్, మండల ప్రధాన కార్యదర్శి దురిశెట్టి సత్యనారాయణ, మండల అధికార ప్రతినిధి దాసరి రఘు, ఐటీ సెల్ కన్వీనర్ నీలం గంగాధర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు అచ్చ సంజీవ్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గణేష్, రమేష్, శ్రీనివాస్, సంతోష్ ,పవన్, శివ ,రాచర్ల హనుమాన్లు, నాగరాజు, జీవన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 21న ట్యాంక్ బండ్ పై కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

### ప్రభుత్వాలు మారినా ఆగని నేతన్నల ఆత్మహత్యలు

### బీసీ రాజ్యాధికార సమితిక అధ్యక్షులు దాసు సురేశ్ పిలుపు

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి....కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఈనెల 21వ తేదీన ట్యాంక్ బండ్ పై గల జలదృశ్యం వద్ద ఘనంగా నిర్వహించి తొలి మలి దశ ఉద్యమకారులను, బాపూజీ సహచరులను ఆహ్వానించనున్నామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ తెలిపారు.. శనివారం కేంద్ర కార్యాలయం నందు జరిగిన ముఖ్య ప్రతినిధుల సమావేశంలో 21 న నిర్వహింప తలపెట్టిన బాపూజీ వర్ధంతి కార్యక్రమంపై చర్చించారు. .తదనంతరం దాసు సురేశ్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ 3 దశల్లో చేసిన భారత స్వాతంత్ర , తెలంగాణ తొలి తుది దశ పోరాటాల ఫలాలు అట్టడుగు , బలహీన వర్గాల ప్రజలకు నేటికీ అందడం లేదని, ఇప్పటికీ తెలంగాణలో దొరల రాజ్యమే నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు .. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని ,రాష్ట్రంలో కులగణన చేస్తామని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో కామారెడ్డి వేదికగా హామీ ఇచ్చినా నేటికీ హామీ నీటిమూటగానే ఉందని అభిప్రాయపడ్డారు.. పదేళ్లుగా అంధకారంలో మగ్గుతున్న ఆత్మహత్య బాధిత నేతన్నల కుటుంబాల దయనీయ స్థితిగతులపై విచారం వ్యక్తం చేసారు.. ప్రభుత్వాలు మారుతున్నా నేతన్నల ఆత్మహత్యలు ఆగక వారి కుటుంబాలు దయనీయ స్థితికి చేరుకుంటున్నాయన్నారు.. ఒక పక్క %ు=ా% ,కాంగ్రెస్ , బీజేపీ ప్రభుత్వాలు పోటీపడి బాపూజీ పేరున యూనివర్సిటీలు, స్టాంపులు సృష్టిస్తున్నాయే తప్ప గత పదేళ్లుగా మృతిచెందిన 400 మంది ఆత్మహత్య బాధిత కుటుంబాలను పరామర్శించిన పాపాన పోలేదన్నారు. ఆత్మహత్య బాధిత నేతన్న కుటుంబ మహిళలు వారి పిల్లల్ని సాకలేక, కుటుంభ భారాన్ని మోయలేక తీవ్ర అవస్థలను ఎదుర్కొనుంటున్న విషయం ప్రభుత్వానికి తెలిసినా వారి పట్ల కనీస కనికరం చూపకపోవడం, వారి కుటుంబాలను ఆదుకోకపోవడం



రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మంచిదికాదన్నారు..బాపూజీ కలలుగన్న సామాజిక , సబ్బండ వర్గాల తెలంగాణ సాకారం అవ్వడానికి తొలి మలిదశ తెలంగాణ ఉద్యమకారులను వర్ధంతి కార్యక్రమానికి ఆహ్వానించనున్నామని దాసు సురేశ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో హామీ ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికలలో సాధ్యం చేసుకునేలా ఉద్యమకారులతో ఆత్మావలోకనం నిర్వహించనున్నామన్నారు. చేనేత ఆత్మహత్య బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు , పది లక్షల ఎక్స్గ్రేషియా సాధించుకునే విధంగా ట్యాంక్ బండ్ వేదికగా 21 నుండి తమ కార్యాచరణను సిద్ధం చేసుకోనున్నామని దాసు సురేశ్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి నాయకులు బోనం ఊర్మిళ, బండారు పద్మావతి, గోషిక స్వప్న, ఉద్యోగ సంఘాల నాయకులు దానకర్ణాచారి, జర్నలిస్టు మారేపల్లి లక్ష్మణ్, రాజు ముదిరాజ్, అనిల్ ,పలు సామాజిక ఉద్యమ కారులు, వివిధ కులసంఘాల నాయకులు పాల్గొన్నారు..

# నాడు తెలంగాణ మలిదశ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా పోరుబాట

### నేడు కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై యువజన నాయకుడిగా పోరుబాట

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 13

తెలంగాణ మలిదశ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా అనేక ఉద్యమాలలో చురుకైన పాత్ర వహించిన నర్రా ప్రశాంత్ రెడ్డి, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి ఎన్నికల హామీలను అమలు చేయాలని నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ ,సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు అడుగుజాడల్లో నడుస్తూ తనకు వెన్నంటే ఉంటూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి కార్యక్రమంలో ముందు వరుసలో ఉంటూ ,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రతి పిలుపును శిరసా వహిస్తాడు నర్రా ప్రశాంత్ రెడ్డి సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన విద్యార్థి నాయకుడు నర్రా ప్రశాంత్ రెడ్డి, హరీష్ రావు సమక్షంలో ఖమ్మం వరద బాధితులకు సహాయార్థం నిత్యవసర సరుకుల పంపకంలో తను కీలక పాత్ర పోషించాడు. ప్రతిపక్ష నేత హరీష్ రావు ఏ కార్యక్రమం నిర్వహించిన ఎక్కడ అరెస్టు అయిన, ప్రతి ధర్నాలో నర్ర ప్రశాంత్ రెడ్డి ముఖ్యభూమిక పోషిస్తారు, ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులు చేస్తున్న ప్రభుత్వం వ్యతిరేక విధానాలకు నిరసనగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆఫీస్ ముందు ధర్నా విజయవంతంలో విద్యార్థి, యువజన నాయకుడు నర్రా ప్రశాంత్ రెడ్డి కీలక పాత్ర ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ తన స్వగ్రామంలో నిరుపేదలకు తనకు తోచిన సహాయంగా ఆ కుటుంబానికి నిత్యవసర వస్తువులను తన మిత్రులతో కలిసి అందజేస్తాడు, యువతలో భక్తి భావన పెంపొందించడానికి తన మిత్ర బృందంతో సంస్థాన్ నారాయణపురంలో దుర్గ అమ్మవారి నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తారు, రంగారెడ్డి





జిల్లాలోని ప్రైవేట్ కళాశాలలో చదవాలనుకున్న నిరుపేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజు కాలేజీ యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థులకు సహాయ సహకారాలు అందించే నాయకుడు నర్రా ప్రశాంత్ రెడ్డి ఇటు రాజకీయాల్లో అటు సేవా రంగంలో రెండిటిలోనూ తన కార్యక్రమాలు నిర్వహిస్తూ చిన్న వయసులోనే గొప్ప పేరు సంపాదించుకున్న నాయకుడు నర్రా ప్రశాంత్ రెడ్డి రాజకీయాల్లో రాణించాలని తన స్వగ్రామంలో సేవలు ఇలాగే కొనసాగించాలని గ్రామ పెద్దలు ప్రజలు కోరుకుంటున్నారు.. యువనేత నర్రా ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షల తో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్



## 15వ వార్డు భీముని దుబ్బ లో అన్నదానం.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 14.

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని వినాయక నవరాత్రోత్సవ కార్యక్రమంలో ఈరోజు 15వ వార్డ్ బిముని దుబ్బ లోని వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ ఆడెపు కమలమధు పాల్గొన్నారు



### గణపతి నవరాత్రి మహోత్సవంలో 108 మంగళ హారతులు

దేవరకొండ సెప్టెంబరు 14 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గణపతి నవరాత్రి మహోత్సవంలో భాగంగా 108 మంది వాసవి మహిళలచే మంగళ హారతి కార్యక్రమాలు ఘనగా నిర్వహించారు. ఈ హారతి కార్యక్రమాలు పంచముఖ హారతి, శంకు హారతి, మత్స హారతి, హంసహారతి, నంది హారతి, చక్ర హారతి, కుంభ హారతి వేద పండితులచే హారతి కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం పాల్గొన్న మహిళలకు డ్రా తీసి ఇమ్మడి భద్రయ్య చంద్రకళ ల సౌజన్యంతో వారికి బహుమతి అందజేశారు. పుష్పం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్యంగా అధ్యక్షుడు చిదేళ్ళ వెంకటేశ్వర్లు శ్రీదేవి కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ జయ కోశాధికారి కొత్త సుబ్బారావు ఉప్పల శ్రీనివాసులు నీల సంజీవ్ కుమార్ పందిరి శ్రీనివాసులు శ్రీదేవి, గార్లపాటి రాజని, బెజవాడ మల్లేశ్వరి, కుంచకూరి శిరీష, మంచి కంటి పద్మ,పానుగంటి వనజ, సముద్రాల రేణుక,నాళ్ల విజయ దామర చంద్రకళ విజయ, గార్లపాటి కల్పన తదితరులు పాల్గొన్నారు.



## వేతనాల మినహాయింపు సమంజసం కాదు

మందమర్రి సెప్టెంబర్ 14: వార్త మిర్రర్ ప్రతినిధి

కార్మికుల ప్రమేయం లేకుండా, వారిని సంప్రదించకుండా వరదల పేరుతో వేతనాలు నుండి ఒకరోజు వేతనాన్ని మినహాయించడం సమంజసం కాదని సింగరేణి రెవల్యూషన్ యూత్ సభ్యులు తెలిపారు. శనివారం ఏరియాలోని కేకే 5 గని పై రెవల్యూషన్ యూత్ ఆధ్వర్యంలో వేతనాల మినహాయింపు నిర్ణయానికి నిరసనగా కార్మికులచే సంతకాల సేకరణ నిర్వహించి, అనంతరం గని మేనేజర్ ప్రదీప్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెవల్యూషన్ యూత్ సభ్యులు మాట్లాడుతూ, ప్రకృతికి విరుద్ధంగా ప్రాణాలకు తెగించి, భూగర్భంలో పని చేస్తూ, దేశానికి వెలుగులు ఇస్తున్నామని, కష్టమైనా, ప్రతికూల వాతావరణం లో పనిచేసే తమ వేతనాల నుండి తమ ప్రమేయం లేకుండా వేతనాలు మినహాయించడం సమంజసం కాదని, ఇప్పటికైనా యాజమాన్యం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో అందరి కార్మికుల ఆర్థిక పరిస్థితి ఒకే విధంగా ఉండదని, చాలామంది కార్మికులు కుటుంబ పోషణ, పిల్లల చదువులకు లక్షల్లో ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. ఐటి మినహాయింపులు, కంపెనీ మినహాయింపులు పోను వచ్చిన జీతంతో కుటుంబాన్ని పోషించడమే కార్మికునికి కష్టంగా ఉందన్నారు. కార్మికుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, వేతనం మినహాయింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. వరదల వలన నష్టపోయిన బాధితులకు సహాయం చేసేందుకు సింగరేణి కార్మికులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని, వారిపై తమకు సైతం సానుభూతి ఉందని, వేతనం నుండి మినహాయింపు కాకుండా, సింగరేణి సహాయనిది పేరిట నిధి సేకరణ నిర్వహిస్తే, కార్మికులు తమ ఇష్టానుసారంగా తమవంతు సహాయం చేస్తారన్నారు. భవిష్యత్తులో కార్మిక సమస్యలపై పోరాటం చేయడానికి ఎల్లప్పుడూ రెవల్యూషన్ యూత్ ముందుంటుందని తెలిపారు.



## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టరేట్ పొందిన రవీందర్ నాయక్ ఘన సన్మానం

దేవరకొండ సెప్టెంబరు 14 వార్త మిర్రర్ ::దేవరకొండ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేరేడుగోమ్ము మండలం,పెద్ద మునిగల్ గ్రామానికి చెందిన కేతావత్ రవీందర్ నాయక్ కాకతీయ యూనివర్సిటీ నుండి పొలిటికల్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పొందినందుకు బీసీ సంక్షేమ సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదు అని మొక్కవోని ధైర్యంతో బీదకుటుంబంలో జన్మించిన వ్యక్తి రవీంద్ర నాయక్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా తెలంగాణ రాష్ట్ర సాధన నే లక్ష్యంగా పనిచేసి ఉన్నత స్థాయిలో డాక్టర్ పట్టా పొంది పేద ప్రజలకు, సమాజానికి,సంఘానికి,సమాజ శ్రేయస్సుకు తోడ్పడుతూ అన్ని వర్గాలకు సేవ చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి అంకం చంద్రమౌళి,కూరెళ్ళ కృష్ణ చారి,గౌరోజు బ్రహ్మచారి పాల్గొన్నారు.



## మాణికేశ్వర నగర్ ఏడు గుళ్ల వినాయకుని దర్శించుకున్న కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 14... మాణికేశ్వరి నగర్ లో 7.టెంపుల్ (ఏడు గుళ్లు) వినాయక మండపాన్ని బీజేపీ మహంకాళి జిల్లా ప్రధానకార్యదర్శి , సికింద్రాబాద్ కంటేస్టేడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గండికోట విజయ్ కుమార్, బిజెపి మహంకాళి జిల్లా ఉపాధ్యక్షులు రాచమల్లు కృష్ణ మూర్తి,కళ్యాణ్,అజయ్ ముదిరాజ్,అయ్యప్ప రెడ్డి, వేణు, ఓర్సు శేఖర్, గోపి,విజయ్,రాం చరణ్,రవి, రాము తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 14...

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తార్నాక డివిజన్ హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అధ్యక్షులు కొట్టం భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న, స్థానిక నాయకులు, మండప నిర్వాహకులు కృష్ణ గౌడ్, కృష్ణ,రఘు,అర్జున్,చిన్ని కృష్ణ,శ్రీను,శ్రీధర్,సాయికుమార్,బాబు జీ,వినోద,ప్రశాంత్, రామ,పీ రామ,జె. ఝాన్సి,మంజు,సరోజ,సృజన,అనుష, జసిక,ధన ప్రసన్న,వినోద కొట్టం పాల్గొన్నారు.



## తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు డిఎన్ఏ పరీక్షలు

మందమర్రి సెప్టెంబర్ 14: వార్త మిర్రర్ ప్రతినిధి

జిల్లా కేంద్రం మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో శనివారం 35 మంది తలసేమియా, సికిల్ సేల్ వ్యాధిగ్రస్తులకు జన్యుపరమైన వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు (డిఎన్ఏ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు, వారి కుటుంబ సభ్యులు హెచ్బిఏ2 రక్త పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని, వ్యాధిగ్రస్తులకు జన్యుపరమైన డిఎన్ఏ పరీక్షలు సైతం చేయించాలన్నారు. దీంతో ఆరోగ్యశ్రీ పథకంతో పాటు రాబోయే కాలంలో సదరం సర్టిఫికెట్ సైతం పొందవచ్చునని సూచించారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యుడు, తలసేమియా ట్రాన్సుషన్ కేంద్రం ఇంచార్జ్ కాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క వ్యాధిగ్రస్తులు, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని, తలసేమియా వ్యాధిగ్రస్తులు హిమోగ్లోబిన్ 9 గ్రాములు, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు హిమోగ్లోబిన్ 7 గ్రాములు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి సూచించారు. ప్రతి ఒక్క వ్యాధిగ్రస్తులు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోన్ మ్యారో ట్రాన్ ప్లాంటేషన్ (హెచ్ఎల్ఏ) మ్యాచింగ్ టెస్ట్ చేయించుకోవాలని తెలిపారు. హెచ్ఎల్ఏ మ్యాచింగ్ అయిన వారు బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ తో వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ ఎంసీ సభ్యుడు వి మధుసూదన్ రెడ్డి, జిల్లా కోశాధికారికే సత్యపాల్ రెడ్డి, రక్త నిధి కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో విద్యార్థిటి ఎస్ ఎస్ యుద్ధభేరి మహాసభ కరపత్రం అవిష్కరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 14....సంక్షేమ హాస్టల్లకు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, మెస్ చార్జీలు 15 వందల రూపాయల నుండి 4 వేలకు పెంచాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడుకూరెల్లి మహేష్ కుమార్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై నవంబర్ 22న హనుమకొండ లో నిర్వహించే విద్యార్థి యుద్ధభేరి మహాసభ కరపత్రాన్ని హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఎస్ఎస్ ఏ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్ మాట్లాడుతూ విద్యతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వాలు విద్యపై వివక్ష చూపితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ తెలంగాణ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ అన్ని గురుకులాలకు వెంటనే పూర్తిస్థాయి ప్రిన్సిపల్స్ లను నియమించాలని డిమాండ్ చేశారు.టి ఎస్ ఎస్ ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెల్లి మహేష్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు వెంటనే సొంత భవనాలు నిర్మించాలని ,పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని గురుకులాలకు వెంటనే పూర్తిస్థాయి ప్రిన్సిపల్ లను నియమించాలని, సంక్షేమ హాస్టల్స్ గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మిట్ చేయాలి ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్, కాలేజీల్లో ప్రభుత్వ సీట్లను పెంచాలని ,సంక్షేమ హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్ట్ లు, వర్కర్స్ పోస్ట్ లను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీ, స్పోకెన్ ఇంగ్లీష్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని, నూతనంగా ఏర్పడ్డ జిల్లా కేంద్రాలలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఇంజనీరింగ్ కాలేజీలు ఫార్మసీ కాలేజీలను ఏర్పాటు చేయాలని, విద్యార్థి సంఘాలకు పార్టీలకు కచ్చితంగా స్టూడెంట్ పే కమిషన్ను వెంటనే ఏర్పాటు చేయాలని, నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గందమల్ల శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాట్లవత్ నారాయణనాయక్ రాష్ట్ర కోశాధికారి, యనమల్ల ప్రవీణ్ గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్, నిర్మల సతీష్ గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ, కూరల ఉదయ్కుమార్ గ్రేట్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ, బి యోగేష్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు, జీ ఉదయ్ కుమార్, సిహెచ్ బాబు, ఈ శివ, శివాజీ, సురేష్, నాగరాజు, నవీన్, భీమేష్, శ్రీనాథ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. సమస్యలపై యుద్ధభేరి మహాసభ కరపత్రాన్ని రిలీజ్ చేస్తూ ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్దేశించి తెలంగాణ సోషలిస్ట్




అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్స్ గురుకులాలు సొంత భవనాలు లేని కారణంగా అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్న కారణంగా దీనితోపాటు మీ చార్జీలు స్కాలర్షిప్లు విద్యార్థులకు సరిపడే అనేక వసతులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని టి, ఎస్ ఎస్, ఏ డిమాండ్ చేస్తుంది అందరిని తెలియజేస్తూ ప్రధాన డిమాండ్లు ,ఎస్సీ, ఎస్టీ, బీసీ, గురుకులాలకు మరియు సంక్షేమా హాస్టల్ కు సొంత భవనాలు తక్షణమే నిర్మించాలని దానితోపాటు విద్యార్థుల యొక్క మార్కెట్ రేట్ల కనుగుణంగా మెస్ చార్జీలను వెంటనే పెంచి ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం స్టూడెంట్ పే కమిషన్లో వెంటనే ఏర్పాటు చేయాలి గురుకులాలో సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సంఖ్య కనుగొనంగా వాడెన్లు వర్కర్స్ ను వెంటనే శాశ్వత ప్రాతిపదికన నియమించాలి ఇలా అనేక డిమాండ్లతో చలో వరంగల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ యొక్క యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయడంలో భాగంగా టి ,ఎస్ ఎస్ ,ఎస్సీ.. గ్రేటర్ హైదరాబాద్ నాయకత్వం మరియు రాష్ట్ర నాయకత్వం యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో గందమల్ల శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాట్లవత్ నారాయణనాయక్ రాష్ట్ర కోశాధికారి, యనమల్ల ప్రవీణ్ గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్, నిర్మల సతీష్ గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ, కూరల ఉదయ్కుమార్ గ్రేట్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ, బి యోగేష్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు, జీ ఉదయ్ కుమార్, సిహెచ్ బాబు, ఈ శివ, శివాజీ, సురేష్, నాగరాజు, నవీన్, భీమేష్, శ్రీనాథ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయకుని మండపం వద్ద అన్న ప్రసాద వితరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 14

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలోని వినాయకుడి మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి,భక్తులకు గ్రామస్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యంగ్ స్టార్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని, గ్రామంలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణం కోసం పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి వినాయకుణ్ణి ప్రతిష్టించి పూజలు నిర్వహించి నిమజ్జనం చేస్తున్నామన్నారు.వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా యంగ్ స్టార్ యూత్ సభ్యులను గ్రామస్తులు అభిన్నదించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యంగ్ స్టార్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## హనుమాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం

మందమర్రి సెప్టెంబర్ 14: వార్త మిర్రర్ ప్రతినిధి మందమరి మున్సిపాలిటీ పరిధిలోని నార్లాపూర్ ఆరో వార్డులు హనుమాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో శనివారం అన్నదానం నిర్వహించారు అంతకుముందు మండపంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు గ్రామస్తులు గణనాథునికి వివిధ రకాల నైవేద్యాలు సమర్పించారు ప్రత్యేక పూజలు అనంతరం నిర్వహించిన అన్నదానంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## మహా గణాధిపతి కి మహా నైవేద్యం

మందమర్రి సెప్టెంబర్ 14: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని ఎస్వీ టెంపుల్ ఏరియాలోని ఓం శ్రీ వరసిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో శనివారం మహాగణాధిపతి కి మహా నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు 51 ప్రసాదాలు స్వామివారికి భక్తితో సమర్పించారు. అనంతరం మహిళలు భుక్యా సుశీల, మట్టపర్తి అన్నపూర్ణ ల ఆద్వర్యంలో లలిత సహస్ర నామాలు పారాయణం చేశారు. అదే విధంగా మండలి ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలచే కుంకుమ పూజ మహొత్సవాన్ని నిర్వహించగా, మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మతసామరస్యానికి ప్రతికగా ప్రతి సంవత్సరం హిందూ, ముస్లిం, క్రిస్టియన్ లు అందరు కలిసి గణపతి నవరాత్రి వేడుకలు నిర్వహించుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో మండలి నిర్వాహకులు జాడ క్రాంతికుమార్, ఎండి ఖాసీం, రాంసింగ్, మేకల సాయికుమార్, కిందింటి కుమార్, మేకల అరుణ్ కుమార్, భీమా గణేష్, రాజు శర్మ, వెంకటేష్, రేవంత్, సోను, అజిత్, విపిన్, మహిళలు, ఏరియా వాసులు పాల్గొన్నారు.



## జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా అక్కల రమేష్

మందమర్రి సెప్టెంబర్ 14: వార్త మిర్రర్ ప్రతినిధి

జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా మంచిర్యాల పట్టణానికి చెందిన అక్కల రమేష్ ను నియమితులయ్యారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్ నియామక పత్రాన్ని రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా గుమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీ లంతా సంఘటితంగా ఉద్యమాలు చేసి, డిమాండ్ల సాధనే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన అక్కల రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించిన సంఘం రాష్ట్ర, జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా పనిచేస్తానని, సంఘం ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు నిర్వహిస్తూ, బీసీ హక్కుల సాధనే లక్ష్యంగా పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గగ్గూరి సత్తయ్య, రాజన్న లు పాల్గొన్నారు.



## అంబేద్కర్ యువజన సంఘం వినాయకుని వద్ద కుంకుమార్చన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 14

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద ప్రజల సంక్షేమం కోరి మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం వేదమంత్రాల సాక్షిగా బ్రాహ్మణోత్తముల దీవెనతో అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు నిర్వహకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో అందరూ పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంఘ పెద్దమనుషులు మారంపెల్లి రాజం, నల్ల చిన్ని, బడుగు లక్ష్మణ్, గుర్రం గంగారాం, మారంపెల్లి రవి, ఏనుగంటి లక్మిరాజం, నల్ల శేఖర్, నల్ల నర్సయ్య, ఏనుగంటీ నరేష్ ,నల్ల విక్రమ్ మరియు సంఘా సభ్యులు, ప్రజలు అందరూ పాల్గొన్నారు




## ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ గా సారా తస్నీమ్

మందమర్రి సెప్టెంబర్ 14: వార్త మిర్రర్ ప్రతినిధి

మండల కేంద్ర%శీ% లోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల ప్రిన్సిపల్ గా రామగుండం లోని మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్ బదిలీపై వచ్చారు. ఇంతవరకు పాఠశాల ప్రిన్సిపల్ గా విధులు నిర్వహించిన జయకృష్ణారెడ్డి జిల్లాలోని దండేపల్లి మండలంలోని లింగాపూర్ లోని ప్రభుత్వ ఆదర్శ(మోడల్) పాఠశాలకు పిజిటి(గణితం) గా బదిలీ అయ్యారు. శనివారం పాఠశాలలో నూతన ప్రిన్సిపల్ గా సారా తస్నీమ్ బాధ్యతలు స్వీకరించగా, బదిలీపై వెళ్తున్న జయకృష్ణారెడ్డి ఆమెకు పుష్పగుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జయకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఇప్పటివరకు పాఠశాల అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతన ప్రిన్సిపల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందించాలని కోరారు.




## జిల్లా స్థాయికి ఎంపికైన విస్డం విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 14

గత మూడు రోజులుగా రాయికల్ మండల కేంద్రంలో నిర్వహింపబడిన మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలలో విస్డం హైస్కూల్ కు చెందిన 15 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అండర్ 17 బాలికల విభాగంలో పాలడుగు శ్రేష్ఠ ( వాలీబాల్ మరియు కబడ్డీ ), అండర్ 17 బాలుర విభాగంలో ఇల్లెందుల వరుణ్ (ఖోఖో ), నోసిన మనీశ్వర్ సాయి(డిస్కస్ త్రో), అండర్ 14 బాలికల విభాగంలో పెద్దిరెడ్డి నవ్యశ్రీ (కబడ్డీ), బోడ మిధున(ఖోఖో), మల్యాల మనస్విని(ఖోఖో), చందనగిరి మధు వర్షిణి(వాలీబాల్), అండర్ 14 బాలుర విభాగంలో కాసారపు మహీధర్ (వాలీబాల్), కొత్త అక్షిత్ (హైజంప్%ఁ%వాలీబాల్), ఇద్దం ప్రద్యుమ్న(ఖోఖో), కండ్లపెల్లి శశాంక్(ఖోఖో), వట్టిమల్ల వికాస్(కబడ్డీ), కొత్త మణితేజ(లాంగ్ జంప్) లు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అందుకు సహకరించిన పిఈటి జగన్, రవిష్ రెడ్డిలను మండల విద్యాధికారి గంగాధర్, పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి లు అభినందించారు.



## గణనాథుని సేవతో పాటు అనాథ పిల్లల సేవలో యూత్ సభ్యులు

వార్త మిర్రర్ మల్లాపూర్ సెప్టెంబర్ 14 :

మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామ గంగపుత్ర వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద శనివారం రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకున్ని భక్తి శ్రద్ధలతో పూజించారు. ఇదిలా ఉండగా అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని మిచ్చమ్మా చారిటబుల్ ట్రస్ట్ లో గల అనాథ పిల్లలకు అందించారు. అటు వినాయకుని సేవతో పాటు అనాథ పిల్లల సేవలో పాల్గొన్న యూత్ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బొల్లి ఉదయ్, దుబాక శ్రీకర్,వివేక్, అభిరామ్ తొకల శంకర్,గడ్డం కార్తీక్,అఖిల్, తేజ,చిట్యాల మనీష్,జశ్వంత్ , కొమిరే సిద్దు,సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## వజీరాబాద్ మేజర్ ప్రాంత రైతులకు నీటి చూడాలి

మిర్యాలగూడ సెప్టెంబర్ 14:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గంలోని వజీరాబాద్ మేజర్ చివరి ప్రాంతంలోని రైతుల పంట పొలాలకు నీరు సరిగా అందడంలేదని దామరచర్ల, ఆడవిదేవులపల్లి మండలాల రైతులు శుక్రవారం రాత్రి ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన అనారోగ్యంగా ఉన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ వెంటనే స్పందించి నీటిపారుదల శాఖ అధికారులను పిలిపించి మాట్లాడుతూ వజీరాబాద్ మేజర్ చివరన ఉన్న ప్రతీ రైతు పంట పొలాలకు సాగు నీరు అందే విధంగా డిజైన్ డిశ్చార్జ్ ప్రకారం నీటివిడుదలను పెంచాలని అదేశాలు ఇచ్చారు. అలాగే పైన ఉన్న ప్రతీ పంట కాల్వల తూముల దగ్గర ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా తన నియోజకవర్గంలోని మేజర్ కాల్వలకు డిజైన్ డిశ్చార్జ్ ప్రకారం నీరు విడుదల చేయాలని కోరారు. సమావేశంలో ఎస్ఇ శ్రీధర్ రావు, ఇఇ లక్ష్మణ్, డిఇఇ గోపినాథ్ ఉన్నారు.



## గాయపడ్డ వెంకటేష్ కు ఆర్థిక సహాయం అందజేత

మందమర్రి సెప్టెంబర్ 14: వార్త మిర్రర్ ప్రతినిధి

ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి, కాలు విరిగి, పనిచేయలేని స్థితిలో ఉన్న మందమర్రి ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శాశ్వత సభ్యుడు ఇప్ప వెంకటేష్ కు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. మందమర్రి పట్టణ ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం పట్టణంలోని వెంకటేష్ స్వగృహంలో ఆయనను పరామర్శించి, వెంకటేష్ కు 5 వేల రూపాయల చెక్ ను అందించి, ఆర్థిక సహాయం చేశారు. అనంతరం అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి మాట్లాడుతూ, ఇప్ప వెంకటేష్ ఇటీవల ప్రమాదంలో కాలు విరగడంతో ఆరు నెలల పని చేసుకోలేని పరిస్థితిలో ఉన్నాడని తెలిపారు. వెంకటేష్ కు అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, ఉపాధ్యక్షులు ఆర్ సుజిత్, కార్యదర్శులు పసుల రవి, ప్రచార కార్యదర్శులు కందుకూరి శ్రీకాంత్, రామసాని సురేందర్, కార్యనిర్వాహక కార్యదర్శి జూపాక సది, మాజీ ప్రధాన కార్యదర్శి మూల అశోక్ రెడ్డి లు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల సందర్భంగా శ్రీ శ్రీనివాస కాలనీ యూత్ అసోసియేషన్ వినాయక ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ

### శ్రీ చైతన్య జూనియర్ కళాశాల వారి సహకారంతో అన్నదాన కార్యక్రమం

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 14

హయత్ నగర్ డిపో రోడ్డు శ్రీ శ్రీనివాస కాలనీ లో శ్రీ శ్రీనివాస యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విగ్నేశ్వరుడి మండపం వద్ద ,శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ వారి సహకారంతో ప్రత్యేక పూజలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా శ్రీ శ్రీనివాస కాలనీ కమిటీ నాయకులు , విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా కాలనీ గౌరవ అధ్యక్షులు పెద్దింటి మాణిక్ రెడ్డి మాట్లాడుతూ అన్నదానం స్వీకరించిన వారి ఆశీస్సులు అన్నదానం చేసిన వారి జీవితాల్లో సానుకూలతను తెస్తాయి, క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాలు చేస్తే జీవితంలో అన్ని రంగాల్లో అపారమైన ప్రయోజనాలను పొందవచ్చు అని అన్నారు. శ్రీనివాస్ కాలనీ గౌరవ అధ్యక్షులు కుంచారం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ అన్నదానం కోటి గోవుల దాన ఫలితం తో సమానమైందని పండితులు చెప్తారు ,ఎందుకంటే అన్ని దానాలన్నిటిలో అన్నదానం గొప్పది అని అన్నారు శ్రీనివాస్ కాలనీ అధ్యక్షులు పైళ్ళ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ. అన్నదానాన్ని ఒక యజ్ఞంలా భావించి చేయాలని వినాయక నవరాత్రుల



ఉత్సవాల్లో అన్నదానాల వల్ల నిరుపేదల ఆకలి ఒక పూట తీర్చవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, శ్రీనివాస కాలనీ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు 1000/ మంది భక్తులకు పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## విశ్వశాంతి పాఠశాలలో ఘనంగా హిందీ దివాస్(హిందీ దినోత్సవం) వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 14

రాయికల్ పట్టణంలోని స్థానిక విశ్వశాంతి పాఠశాలలో హిందీ దివాస్(హిందీ దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పిల్లలందరూ ? ? ఆకృతిలో కూర్చొని చూపరులను ఆలరించారు.పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ మన జాతీయ భాష(నేషనల్ ల్యాంగ్వేజ్)గా పేరుగాంచిన "హిందీ" భాషకు సెప్టెంబర్ 14న ఓ ప్రత్యేకత ఉంది. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14ను "హిందీ దివస్" (హిందీ దినోత్సవం)గా జరుపుకుంటారు. ఇందుకు గల కారణం 1949వ సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీన హిందీ భాషను అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించింది. అప్పటి నుండి ఈ తేదీను హిందీ దివస్‌గా జరుపుకోవడం ఆనవాయితీ.మనం గమనించినట్లయితే శుద్ధ హిందీ(ప్యూర్ హిందీ) భాషను రేడియోలలో, టి.వి. వార్తలలో వినవచ్చు. ప్రస్తుతం చలామణిలో ఉన్న హిందీ భాష చాలా వరకూ సులభతరం చేయబడింది. ప్రపంచంలోని చాలా దేశాలలో హిందీ భాషను మాట్లాడుతారు. మారిషస్, ట్రినిడాడ్, అమెరికా, దక్షిణాఫ్రికా, న్యూజిల్యాండ్ వంటి చాలా దేశాలలో ఇప్పటికీ హిందీ ముఖ్య భాషగా ఉంది అయితే... మనలో చాలా మందికి తెలియని విషయం ఏంటంటే ప్రపంచంలోనే ఎక్కువగా మాట్లాడే భాషలలో హిందీ భాష రెండవది కావడం. ఇది మనం అందరం గర్వించదగిన విషయం. మన జాతిపిత మహాత్మా గాంధీ కూడా దేశంలో ఐక్యతను తీసుకురావడానికి ఈ భాషనే వాడేవారు. ఈ భాషను "లాంగ్వేజ్ ఆఫ్ యూనిటి" అనేవారు. అంత గొప్పది మన హిందీ భాష, అందుకే అన్నారు మేరా భారత్



మహాన్ అని..! కాబట్టి హిందీ నేర్చుకుంటే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భాష సమస్య లేకుండా జీవించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్, శారు, స్రవంతి, మనీషా, సంజన, శృతి, మమత పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ఉచితంగా షుగర్, బీపీ, టెస్టులు

దేవరకొండ సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ ::

నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్న సదుద్దేశంతోనే లైన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి అన్నారు. దేవరకొండ పట్టణంలో స్థానిక పాత రామాలయ దేవాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర వారి ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత షుగర్ బీపీ టెస్టులను నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో భాగంగా కాలనీవాసులంతా ఉచితంగా షుగర్ బీపీ టెస్టను చేయించుకున్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఏదైనా అనారోగ్యం వచ్చి ఆసుపత్రికి వెళ్లాలంటే టెస్టుల పేరుతో వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితిలో ఉన్నామని, అలాంటి పరిస్థితులు నిరుపేదలకు రూపాయ ఖర్చు లేకుండా లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర వారి ఆధ్వర్యంలో నిర్వహించామని కాలనీ ప్రజలందరూ ఈ సదా అవకాశాన్ని వినియోగించుకున్నారని ఆమె తెలిపారు. లైన్స్ క్లబ్ కేవలం ఎప్పటికప్పుడు పేదవారికి మరింత చేరువయ్య దిశగా లయన్స్ క్లబ్ ఆఫ్ పనిచేస్తుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సెక్రటరీ అలివేలు మంగ, సముద్రాల వనజ, డిసి జయలక్ష్మి, పాస్ట్ ప్రెసిడెంట్ సంపూర్ణ రాణి, ఏంజెఎఫ్ గాజుల రాజేష్,రీజియన్ సెక్రటరీ పగిడిమర్రి ఎం జె ఎఫ్ శామ్సన్ తదితరులు పాల్గొన్నారు.




## గణేష్ నిమజ్జనాన్ని పోలీస్ సూచనలను తప్పకుండా పాటించాలి

మిర్యాలగూడ సెప్టెంబర్ 14:- (వార్త మిర్రర్) గణేష్ నిమజ్జనం దృష్ట్యా శోభాయాత్ర నిర్వాహకులు పోలీస్ సూచనలు తప్పనిసరిగా పాటించాలి లేకుంటే వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోగలమని ఒన్ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్ ఆన్నారు.శోభా యాత్రలో డిజె సౌండ్ బాక్సులను ఉపయోగించరాదని ఉపయోగించిన సౌండ్ బాక్సులను సీజ్ చేయడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుని గమన్నారు.శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలన్నారు. విద్యుత్ తీగలను, వచ్చే పోయే వాహనాలను గమనించుకుంటూ యాత్రను నిర్వహించాలన్నారు.శోభా యాత్రలో అశ్లీల నృత్యాలు గానీ మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను, పాటల్ని గాని ప్రదర్శించరాదన్నారు.శోభాయాత్రలో బాణాసంచా కాల్చుట పూర్తిగా నిషేధమని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిమజ్జనం సమయంలో నీటి వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని, నీటి వద్దకు చిన్న పిల్లలను రానీయకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమం చేయాలన్నారు.

## ఎమ్మార్పీఎస్ టి జి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి ముదిగొండ ఎల్లేష్ మాదిగ రాజీనామా



దేవరకొండ సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ :ఎమ్మార్పీఎస్ తెలంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి వంగపల్లి సంఘానికి రాజీనామా చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు, సంఘంలో 12 సంవత్సరాలుగా పనీ చేస్తున్నా సంఘం నుండి వెలిపోడనికి గల కారణాలు ఏమి లేవు, దయచేసి సహచర ఉద్యమ మిత్రులు కూడా తప్పుగా అర్థం చేసుకోవద్దు అన్ని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు, తన వ్యక్తిగత కారణాల వలన నేనూ సంఘానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు,12 సంవత్సరాలు ప్రజా సేవా కార్యక్రమాలు చేస్తూ వంగపల్లి శ్రీనివాస్ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ కోసం , దళితుల హక్కుల కోసం పని చెయ్యడం జరిగిందీ అనీ అన్నారు, తను ఎవరి పైనా కోపంతో కాని ద్వేషం తో కాని రాజీనామా చేయడం లేదని అన్నారు, తన ఆర్థిక ఇబ్బందుల వలన నేనూ సంఘానికి సేవా చేయలేకపోతు న్నాను అని సంఘానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డుపై నిర్లక్ష్యంగా ఆపిన ట్రక్కు ను ఢీ కొట్టిన అంబులెన్స్ ఘటనలో ఒకరు మృతి,



మిర్యాలగూడ సెప్టెంబర్ 14:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం కిష్టపురం గ్రామ వద్ద సిగ్నల్ లేకుండా రోడ్డుపై నిల్చున్న టిప్పర్ ను శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో ప్రైవేట్ అంబులెన్స్ ఢీకొనడంతో డ్రైవర్ రాకేష్ తీవ్రగాయాలకు గురై అక్కడికక్కడే మరణించగా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. నెల్లూరు నుండి కిడ్నీ రోగి సునీత, ఆమె బంధువు సుక్కమ్మ, కేర్ టేకర్ శివకుమార్, టెక్నీషియన్ సునీల్ కుమార్ లతో హైదరాబాద్ కు వెళ్తుండగా కిష్టపురం వద్ద రోడ్డుపై సిగ్నల్ లేకుండా లారీ నిలిపి ఉండగా అంబులెన్స్ ను ధికొట్టగా డ్రైవర్ అక్కడికక్కడే మరణించాడు. ముగ్గురికి గాయాలు అయ్యాయి. వారిని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుడు రాకేష్ తల్లి పుష్పలత ఫిర్యాదు మేరకు రూరల్ ఎఎస్ఐ రాములునాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు సక్రమంగా పార్కింగ్ చేయని లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేశామని తెలిపారు. రోడ్డుపై ఎలాంటి సూచికలు లేకుండా రిపేర్ పేరుతో నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ కె.వీరబాబు హెచ్చరించారు.



## విశేష పూజలు అందుకుంటున్న గల్లీ కా గణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గణనాథుడు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ సెప్టెంబర్ 14... తార్నాక నాగార్జున నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గల్లీ కా గణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గణనాథుడు విశేష పూజలు అందుకుంటున్నారు. పలువురు భక్తులు గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం పలువురు గణనాథుని దర్శించుకున్నారు. ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు ర్యాల రాజేందర్ యాదవ్ పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు శివ , విక్రమ్ , రాకేష్ సాయి, సురేష్,అనిల్,పవన్,చందు, చక్రి,అశ్విని తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కుమ్మరి వాడలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

ఎస్సై జగన్ సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 14:( వార్త మిర్రర్ ) నారాయణపురం:కుమ్మరి వాడలో అన్నదాన కార్యక్రమంలో నారాయణపురం: యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండల కేంద్రంలోని కుమ్మరివాడలో గణేష్ నవరాత్రులలో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణపురం ఎస్సై జగన్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్ మాట్లాడుతూ... భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను విజయవంతంగా ముగించుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీలు నిమజ్జన కార్యక్రమానికి కూడా ముగించు కోవాలని అన్నారు. కుమ్మరివాడలో అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నారాయణపురం ఎస్సై జగన్ ను శాలువాతో సన్మానించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కుమ్మరి యువజనులు,ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.శాలివాహన :కుమ్మరి వీధిలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎస్సై జగన్. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండల కేంద్రంలోని కుమ్మరివాడలో గణేష్ నవరాత్రులలో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణపురం ఎస్సై జగన్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎస్సై జగన్ మాట్లాడుతూ... భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలను విజయవంతంగా ముగించుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీలు నిమజ్జన కార్యక్రమానికి కూడా ముగించుకోవాలని అన్నారు. కుమ్మరివాడలో అన్న



దాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నారాయణపురం ఎస్ఐ జగన్ ను శాలువాతో సన్మానించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కుమ్మరి యువజనులు,ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కుమ్మరి వీధిలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎస్సై జగన్.




## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో అన్నదానం

దేవరకొండ సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ :లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో శనివారం నాడు దేవరకొండ పట్టణంలో స్థానిక పాత రామాలయం దేవాలయంలో వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ వినాయక నవరాత్రుల సందర్భంగా దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. గణేష్ నవరాత్రులు భాగంగా భక్తులు భక్తిశ్రద్ధలతో నియమనిష్ఠాలతో ఈ గణేష్ నవరాత్రుల పండుగను పట్టణవాసులు ఘనంగా నిర్వహించు కుంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సహస్ర క్లబ్ అధ్యక్షురాలు సిరందాసు శివపార్వతి సెక్రటరీ అలివేలు మంగ సముద్రాల వనజ డిసి జయలక్ష్మి పాస్ట్ ప్రెసిడెంట్ సంపూర్ణ రాణి గారు ఏంజెఎఫ్ గాజుల రాజేష్ రీజియన్ సెక్రటరీ పగిడిమర్రి రఘు రాములు ఎం జె ఎఫ్ శామ్సన్ తదితరులు పాల్గొన్నారు..



## లియన, లియన్ శ్రేయన్ష్ కి రెండవ జన్మదిన శుభాకాంక్షలు

సంస్థాన్ నారాయణపూర్, సెప్టెంబర్ 14( వార్త మిర్రర్)

ఈరోజు రెండవ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న "మాడుగుల కమలాకర్ – సుభాషిణి" దంపతుల, "ముద్దుల తనయ లియన", "తనయుడు లియన్ శ్రేయన్ష్" కి జన్మదిన శుభాకాంక్షలు.మీ తల్లి తండ్రి, బాటలో మహోన్నతమైన కీర్తిని సంపాదించుకోవాలనిఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,సిరి సంపదలతో కలకాలం వర్ధిల్లాలని, నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని, చదువులో ఉన్నత (ఐఏఎస్ ఐపీఎస్) స్థాయిలో ఉండాలని , మనస్ఫూర్తిగా కోరుకుంటూఅన్నయ్య:"హన్షిత్ జోహన్,"మేనత్త – మేనమామ: కవిత – జేమ్స్, బావ: వికాస్, అక్క: నిఖిత,తాత – నానమ్మ: మాడుగుల దేవయ్య – కమల, మరియు కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు...మీ బాబాయ్ ఉప్పల పెల్లి బాలక్రిష్ణ ప్రత్యేక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు



## గణనాధుడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ...ఎముక జంగయ్య

కల్వకుర్తి సెప్టెంబర్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:– గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కల్వకుర్తి గ్రీన్ పార్క్ కాలనీలో ఏకదంతుడి పూజ కార్యక్రమంలో జిల్లెల్ల మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ విఘ్నేశ్వరుడి కరుణాకటాక్షాలతో ప్రతి కుటుంబం సుభిక్షంగా సుఖసంతోషాలతో గడపాలని విజయాల సిద్ధించాలని ఎముక జంగయ్య అభిలాషించాడు. ఈ కార్యక్రమంలో కాలని పెద్దలు, మహిళలు,బాల వినాయక భక్తబృందం,తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారిపై త్రిబల్ ఆర్ భూ నిర్వాసితుల ధర్నా

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 14

త్రిబుల్ ఆర్ లో భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులు శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు.వెంటనే పోలీసులు జోక్యం చేసుకొని ధర్నాని విరమింపజేశారు అనంతరం లింగారెడ్డిగూడెంలోని ఫంక్షన్ హాల్ లో త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల సదస్సును ఏర్పాటు చేసుకుని మాట్లాడారు. వారు మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ లో భూములు ,ప్లాట్లు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు భూమికి బదులుగా భూమి ఇవ్వాలని, అదేవిధంగా ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు ప్రస్తుత మార్కెట్ రేటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇస్తున్న రేటు సరిపోకపోవడంతో ఇబ్బందులకు గురవుతామని వారు తెలిపారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ బాధ్యత తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బుర్గు కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దటి బుచ్చిరెడ్డి ,సింగిల్ విండో డైరెక్టర్ బోరం నర్సిరెడ్డి, రైతు నాయకులు పల్లె శేఖర్ రెడ్డి, ఆకుల ధర్మయ్య ,బోయ యాదయ్య, గుండెబోయిన వెంకటేశం, గోపగొని లక్ష్మణ్, ఉష్కాగుల రమేష్, సంధగళ్ళ మల్లేష్, జాల వెంకటేష్, జంగయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు



## తార్నాక లాస్యల్ కుటుంబ సభ్యుల గణనాధుడికి దర్శించుకున్న నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 14 .... తార్నాకలోని లాస్యల్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా లాస్యల్ కుటుంబ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. . శనివారం మండపం ప్రాంగణంలో వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయేందర్ లాస్యల్ ఏ. నరేందర్, కళావతి ఓంప్రకాష్, అమ్ము తో పాటు పలువురు పాల్గొన్నారు.



## బీసీలు హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి

మందమర్రి సెప్టెంబర్ 14: వార్త మిర్రర్ ప్రతినిధి బీసీలు సంఘటితమై హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని బీసీ సంఘాల నాయకులు కోరారు శనివారం పట్టణంలోని శ్రీకృష్ణ గార్డెన్లో బీసీ కుల సంఘాల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పలు కులు సంఘాల నాయకులు మాట్లాడారు.బీసీల ఉన్నతిని కాంక్షిస్తూ,సంఘం బలోపేతమే లక్ష్యంగా బీసీ కుల సంఘాల ఐక్య వేదిక ఏర్పాటు చేస్తున్నామని బీసీ లందరు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. బీసీలను సంఘటిత పరిచి, ఐక్యతను చాటడంతో పాటు భవిష్యత్ కార్యాచరణ రూపకల్పన కోసం, బీసీ కుల సంఘాల ఐక్య వేదిక సమావేశం నిర్వహించడం జరిగిందని ఈ కార్యాచరణలో అన్ని కులాల వారిని భాగస్వాములను చేయాలనే సంకల్పంతో అన్ని కుల సంఘాలతో ఐక్య కుల సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించే లక్ష్యంతో ఉద్యమించాలని సూచించారు.ఈకార్యక్రమంలో మిట్ట లక్ష్మణ్ పటేల్, పార్వతి రాజిరెడ్డి, గాజుల సుదర్శన్,మాయ రమేష్, కుదిరే అంజయ్య, నలువల సమ్మయ్య యాదవ్, మద్ది వేణుగోపాల్ గౌడ్, కొత్తపల్లి సత్యనారాయణ, మాయ శ్రీనివాస్, కట్ల మోహన్, సూరంపల్లి శ్రీనివాస్, అడిగోప్పుల మురళి, తౌటం శ్రీనివాస్, బుర్ర వెంకటేష్ గౌడ్, మురహరి రవి, రామ్ చందర్, పరుశురాం, సాయి, పాల్గొన్నారు.



## గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బురుజు (బొడ్రాయి) గణపతి ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ

### తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ - బద్దం నిఖిల్ గౌడ్ సహకారంతో అన్నదాన కార్యక్రమం

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 14

నాగోల్ బురుజు( బొడ్రాయి) గణేష్ ఉత్సవ కమిటీ.ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి మండపం వద్ద తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ వారి కుమారులు యువ వ్యాపారవేత్త బద్దం నిఖిల్ గౌడ్ సహకారంతో గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు, నిర్వహించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన బద్దం ధనుంజయ్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదానం స్వీకరించిన వారి ఆశీస్సులు అన్నదానం చేసిన వారి జీవితాల్లో సానుకూలతను తెస్తాయి అని, క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాలు చేస్తే జీవితంలో అన్ని రంగాల్లో అపారమైన ప్రయోజనాలను పొందవచ్చు అని అన్నారు.అన్నదానం కోటి గోవుల దాన ఫలితం తో సమానమైందని పండితులు చెప్తారు ,ఎందుకంటే అన్ని దానాలన్నిటిలో అన్నదానం గొప్పది అని అన్నారు. అన్నదానాన్ని ఒక యజ్ఞంలా భావించి చేయాలని వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో అన్నదానాల వల్ల నిరుపేదల ఆకలి ఒక పూట తీర్చవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బురుజు (బొడ్రాయి) గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నాగోల్ గ్రామం ప్రజలు, మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, నాగోల్ గ్రామ ప్రజలు మహిళలు, చిన్నారులు గణపతి పూజ ,అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది

### "అన్నదానంతో ఎంతో పుణ్యఫలం లభిస్తుంది

### భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు అన్యపు ప్రభు ముదిరాజ్,

వార్త మిర్రర్ శంషాబాద్ అన్ని దానాల కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని, ప్రజలకు అన్నదానం చేయడం వల్ల ఎంతో పుణ్యఫలం లభిస్తుందని ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్యపు ప్రభువు ముదిరాజ్ అన్నారు. శనివారం శంషాబాద్ పట్టణంలోని ఎయిర్పోర్ట్ కాలనీ రోడ్ నెంబర్ 14 లో నాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్యపు ప్రభు హాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆ విఘ్నేశ్వరుని కృప ప్రజలందరిపై ఉండాలని కోరారు. గణేష్ నవరాత్రి వేడుకలు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కౌన్సిల్ సభ్యులు రాహుల్ నాయక్, బంజారా యూత్ కార్మిక విభాగం హరినాయక్, యూత్ సభ్యులు పాల్గొన్నారు...



## అయోధ్య యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గణనాథుడికి ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 14 ....లాలాపేట్ లో

అయోధ్య యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10 సంవత్సరాల నుండి వినాయకుడి మండపం నెలకొల్పి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. శనివారం రోజు మండపం ప్రాంగణంలో వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.వినాయక విగ్రహాన్ని విజయేందర్ లాస్యల్ కుటుంబం అందజేసినట్టు, ఏ. నరేందర్, కళావతి ఓంప్రకాష్, అమ్ము అన్నదానముకు సహకారం అందించినట్లు మండప నిర్వాహకులు తెలిపారు.




## యువ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర నాట్య నృత్య ప్రదర్శన

### చూపరులను ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

యాచారం వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 14యాచారం మండలం, గాండ్ల గూడెం గ్రామంలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా యువ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి పూజ అనంతరం ఆంధ్ర నాట్య నృత్య ప్రదర్శన నిర్వహించారు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని ,ఆంధ్ర నాట్య నృత్య ప్రదర్శన ఇచ్చారు. చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది, అనంతరం నాట్య ప్రదర్శన చేసిన చిన్నారులను యువ చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు, ప్రముఖులు మొగిలి లక్ష్మణ్ సాగర్, భూతరాజు లక్ష్మి ,భూతరాజు లక్ష్మణ్, భూతరాజు అబ్బాలయ్య, దేవరకొండ జంగయ్య , గంగాల గణేష్ దేవరకొండ యాదయ్య, పెండ్యాల బ్రహ్మయ్య, మాధగోని దుర్గయ్య, బర్ల కృష్ణ, గంట శ్రీనివాస్ , నక్క కృష్ణ, గంగాల శేఖర్, రాజశేఖర్ ,వెంకటేష్ ,శ్రీశైలం మహేష్ ,బర్ల గణేష్, నక్క మహేష్, తదితరులు పాల్గొన్నారు